మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

శనివారం 8 ఫిబ్రవరి 2025 | పేజీలు 8

## న్యూటౌన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల తనిఖీ చేసిన కలెక్టర్



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** విద్యార్థులు పాఠ్యాంశాలు చదివి అవగాహన చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. శుక్రవారం మహబూబ్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల న్యూటౌన్ ఎస్.ఎస్. గుట్టను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు బోధన, మెనూ అంశాలపై అడిగి తెలుసుకున్నారు పరిసరాల ను,వంట గది,స్టోర్ రూం పరిశీలించారు. వంట గది,పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాఠశాల వెనుక మిగతా 2లో

# విద్యార్థులు ఒత్తిడిని జయించాలి

### - విజయం సాధించే వరకు విశ్రమించకూడదు - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** శుక్రవారం కొల్లాపూర్ నియోజకవర్గంలోని విద్యార్థులకు, యువతలో ప్రేరణ ఇవ్వడానికి ఆత్మస్థైర్యం, ఆత్మవిశ్వాసం, పెంపొందించడానికి రత్నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొల్లాపూర్ పట్టణంలోని మినీ స్టేడియంలో భారీగా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల్లో నేర్చుకున్న విషయాలను సరైన విధంగా రాయలేకపోవడం ఒక ప్రధాన సమస్యగా మారింది. దీని కారణంగా వారు మానసికంగా ఒత్తిడికి లోనవుతూ, కొన్నిసార్లు ఆత్మవిశ్వాసం కోల్పోయి తప్పుదారుల్లో వెళ్తూ తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, జీవితంలో ప్రతి ఒక్కరికి అపజయం ఎదురవుతుందని, దాంతో కృంగిపోవద్దని తిరిగి దానిపై పోరాడాలని విజయం సాధించేవరకు కష్టపడాలని విద్యార్థులకు సూచించారు ప్రణాళిక బద్ధంగా చదువుకొని పరీక్షలు మంచిగా రాసి ఉత్తీర్ణత సాధించాలని పిలుపునిచ్చారు. జీవితంలో ప్రతి ఒక్కరికి అపజయం సహజం. దానిని ఓటమిగా భావించకుండా, మరింత కృషి చేసి విజయాన్ని సాధించే దిశగా ప్రయత్నించాలన్నారు , పరీక్షల్లో ప్రణాళికాబద్ధంగా సిద్ధం అయితే ఉత్తీర్ణత సాధించడం సులభమవుతుంది తగిన సమయపాలన, సక్రమమైన ప్రాక్టీస్ ద్వారా ప్రశ్నలకు సరైన సమాధానాలు రాయడం అలవాటు చేసుకోవాలి. ప్రస్తుతం పదో తరగతి, ఇంటర్ విద్యార్థులు పరీక్షల్లో ఫెయిల్ అవ్వడంతో జీవితాన్ని కోల్పోయామనే భావనకు లోనవుతున్నారు. ఇది సరైన దృక్పథం కాదని, ఐఏఎస్, ఐపీఎస్ లాంటి ఉన్నతస్థాయికి చేరినవారూ ఏదో ఒక దశలో అపజయాన్ని ఎదుర్కొన్న వారేనని అపజయం అనేది విజయానికి మొదటి మెట్టుగా భావించి, మరింత పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థి తనలో తను ప్రేరణ రగిలించుకుంటూ నిరంతర జ్ఞాన సమపార్జన చేస్తూ ఉండాలని తద్వారా పరీక్షల్లో చాలా సులభంగా సమస్యలను వివరించగలుగుతామని తెలిపారు. విద్యార్థులు ఆత్మవిశ్వాసం పెంపొందించుకుంటూ తనని తాను నమ్ముకోవడం ముఖ్యమని సూచించారు. విద్యార్థులందరూ ఇష్టపడి చదివి తల్లిదండ్రులకు సమాజానికి మంచి పేరు తేవాలని జీవితంలో ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీఈవో రమేష్ కుమార్, డి ఐ ఓ వెంకటరమణ, ఆర్డీవో బన్సీలాల్, తాసిల్దార్ విష్ణు వర్ధన్ రావు వివిధ పాఠశాలల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో కమిటీలు కీలకం

### - కమిటీ సభ్యులను నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదు - ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి స్పష్టీకరణ



**రాజాపూర్ మేజర్ న్యూస్.** ఇందిరమ్మ కమిటీల ఆమోదంతోనే అధికారులు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి కోరారు. కమిటీ సభ్యులు లేకుండా గ్రామాలలో లబ్దిదారుల గురించి విచారణ,సర్వే కార్యక్రమాలు కూడా చేయకూడదని స్పష్టం చేసారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన ప్రక్రియను పూర్తి చేసే క్రమంలో కొన్ని గ్రామాల్లో అధికారులను ఇందిరమ్మ కమిటీ సభ్యులను పట్టించుకోవడం లేదనే ఫిర్యాదులు తన దృష్టికి వచ్చాయని శుక్రవారం మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.ఈ విధంగా అధికారులు ఏకపక్షంగా వ్యవహరించిన ప్రాంతాల్లో కమిటీ సభ్యులు నిరసన తెలిపారని కూడా తన దృష్టికి వచ్చిందన్నారు.అయితే గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అర్హులైన లబ్దిదారులను గుర్తించడంలోనూ, అనర్హులను ఏరివేయడంలోనూ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కీలకమని గుర్తు చేసారు.ఇందిరమ్మ కమిటీ సభ్యుల ప్రమేయం లేకుండా అధికారులు సిద్ధం చేసిన ఇందిరమ్మ గృహ లబ్దిదారుల జాబితాలు ఫైనల్ కాదని మరోసారి పునరుద్ఘాటించారు.అధికారులు అన్ని ప్రాంతాల్లోనూ ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో ఇందిరమ్మ కమిటీ సభ్యులను కలుపుకొని పోవాలని సూచించారు. కమిటీ సభ్యులను అదికారులు నిర్లక్ష్యం చేసే సహించేది లేదని పేర్కొన్నారు.

## సంత్ శ్రీ సేవాలాల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిద్దాం

### - గిరిజన నేతలతో ఎమ్మెల్యే మేఘా రెడ్డి సమీక్ష సమావేశం



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఫిబ్రవరి, 15న గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలల్ జయంతి వేడుకలను వనపర్తి జిల్లాలో ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేయాలని స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి సూచించారు.శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అధ్యక్షతన సంత్ శ్రీ సేవాలాల్ 286వ జయంతి వేడుకల నిర్వహణ పై గిరిజన నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవాలాల్ జయంతి వేడుకలను పార్టీలకతీతంగా ఘనంగా నిర్వహించేందుకు ప్రణాళికలు చేయాలని సూచించారు. ఇందులో గిరిజన సంఘాల నాయకులు, ఉద్యోగులు బాధ్యతలు తీసుకొని గిరిజన సాంప్రదాయ బద్ధంగా, భక్తిశ్రద్ధలతో మిగతా 2లో

## కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన మంత్రి జూపల్లి





**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్:** ఆర్థికఅవరోధాలు ఉన్నా ప్రతిఇంటా సౌభాగ్యాన్ని నింపాలనే మహా సంకల్పంతో రూ పొందించిన అభయ హస్తం హామీలన్నీ తూ.చ తప్పకుండా అమలు చేస్తున్నామని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం కొల్లాపూర్ పట్టణంలోని మండల రెవెన్యూ కార్యాలయ ప్రాంగణంలో కొల్లాపూర్, వీపనగండ్ల, కోడేరు, పెంట్లవెల్లి మండలాలకు చెందిన 250 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ సీయం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, రూ. 500 కే గ్యాస్ సిలిండర్, ప్రతీ పేద కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, రూ. 2 లక్షల లోపు రైతురుణాల మాఫీ, రైతు భరోసా, సన్నాలకు క్వింటాలుకు రూ. 500 బోనస్, రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ ఉచిత వైద్యం పరిమితి పెంపు, ఇందిరమ్మ ఇండ్లు వంటి అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని పేర్కొన్నారు. కేసీఆర్ పాలనలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 8 లక్షల కోట్ల అప్పు చేసిందని, నెలకు రూ, 6500 వడ్డీ కడుతున్నామని, ఇంత అప్పుల భారం ఉన్న దశల వారీగా ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని, ప్రజలు దీన్ని అర్థం చేసుకోవాలని కోరారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని అర్హులైన ప్రతి ఒకరు ప్రభుత్వం ద్వారా అమలవుతున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు

### వెల్టూర్ జాతీయ రహదారిపై

## ఘోర రోడ్డు ప్రమాదం

- కంటైనర్... కారు డీ ఇద్దరు మృతి... నలుగురికి తీవ్ర గాయాలు
- రెండు గంటల పాటు స్తంభించిన 44వ జాతీయ రహదారి
- మృతులు హైదరాబాద్ కూకట్ పల్లి కిచెందినవారీగా గుర్తింపు
- కర్నూలులో గృహప్రవేశానికి వెళుతుండగా జరిగిన సంఘటన



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం వెల్టూర్ స్టేజి సమీపంలో బెంగళూరు హైవేపై ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది ఈ ఘటనలో ఓ చిన్నారి అక్కడికక్కడే మృతి చెందగా మిగతా 2లో









సూర్య
www.suryaa.com
శనివారం
8 ఫిబ్రవరి 2025

## ప్రభుత్వ ఉన్నత పాఠశాల న్యూటౌన్ తనిఖీ చేసిన కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)



ఉన్న పార్క్ నుండి పాఠశాల లోకి ప్రవేశించే దారిని మూసివేయాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. తొలుత 9వ తరగతి విద్యార్థిని, విద్యార్థులతో మాట్లాడి పాఠ్యాంశాలు బోధన, వారి లక్ష్యాలు గురించి తెలుసుకున్నారు. ఇంగ్లీష్ టెక్స్ట్ బుక్ లో పాఠ్యాంశాలు విద్యార్థులతో పఠనం గావించారు. పఠనంతో పాటు పూర్తిగా విషయం పట్ల అవగాహన చేసుకోవాలని అన్నారు. 10వ తరగతి ఇంగ్లీష్, ఉర్దూ మీడియం తరగతి గదులను సందర్శించి విద్యార్థినీ, విద్యార్థులతో మాట్లాడారు. ప్రత్యేక తరగతులు నిర్వహణ, సాయంత్రం స్నాక్స్ గురించి, భవిష్యత్‌లో జీవితంలో కెరీర్ గురించి అడిగి తెలుసుకున్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరో మహిళ మృతి చెందింది పెద్దమందడి ఎస్ఐ యుగంధర్ రెడ్డి తెలిపిన వివరాల మేరకు హైదరాబాదులో కుక్కట్ పల్లికి చెందిన చిన్నబాయి కుటుంబ సభ్యులతో కలిసి కర్నూలు జిల్లా కేంద్రంలో గల బంధువుల గృహప్రవేశం కొరకు శుక్రవారం ఉదయం హైదరాబాద్ నుండి కారు (AP09BU0307) లో బయలు దేరారు. 9గంటల సమయంలో వీరు ప్రయాణిస్తున్న కారు వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం వెల్టూర్ స్టేజి సమీపంలోకి రాగానే హైదరాబాద్ నుండి కర్నూలు వైపు వెళుతున్న డీసీఎం (MH46BF8950) డ్రైవర్ సడన్ బ్రేక్ వేయడంతో కారు డీసీఎంను వెనక నుండి ఢీకొనడం వల్ల కారు వెనక ఉన్న మరో ట్రక్కు (HR74A7539) కారును వెనక బాగాన బలంగా ఢీకొనడంతో రెండింటి మధ్యలో ఉన్న కారు పూర్తిగా నుజ్జు నుజ్జు అయ్యింది రెండు వాహనాల మధ్య కారు ఉండటం తో పాటు వాహనాలు వేగంగా ఉండటం తో ప్రమాదం తీవ్రస్థాయిలో జరిగింది. దీంతో కారులో ఇరుకున్న వారిని బయటకు తీసేందుకు స్థానికులు, హైవే సిబ్బంది ఎంతో శ్రమించారు కారులో ఉన్న సాఫీయాన్(10) అక్కడికక్కడే మృతి చెందగా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ హాజరాంబి (45) మృతి చెందింది. చిన్న బాబు, మౌలాలి, సిద్దంబి, జాహ్నవిలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో పాటు తీవ్రంగా గాయపడిన వారిని 108 లో వనపర్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై యుగంధర్ రెడ్డి తెలిపారు. రోడ్డు మధ్యలో ప్రమాదం చోటు చేసుకోవడంతో గంటకు పైగా ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడ్డిది సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు హైవే సిబ్బంది ప్రమాదానికి గురైన వాహనాలను క్రేన్ సహాయంతో పక్కకు తీయించి ప్రయాణికులకు రాకపోకలను సాగించారు.

## సంత్ శ్రీ సేవాలాల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిద్దాం

(మొదటి పేజీ తరువాయి)

సేవాలాల్ మహారాజ్‌కు పూజలు నిర్వహించేవిధంగా చూడాలన్నారు. అధికారులు, గిరిజన సంఘం నాయకులు సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించేందుకు నిర్ణయించి వేడుకల నిర్వహణకు వనపర్తి జిల్లాకు రూ. 2.68 లక్షలు మంజూరు చేయడం జరిగింది. దీనికి అనుగుణంగా కార్యక్రమ నిర్వహణకు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి నిర్వహణ కమిటీని ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. నిర్వహణ కమిటీకి స్థానిక శాసన సభ్యులు అధ్యక్షులు గాను, జిల్లా పౌర సంబంధాల అధికారి కన్వీనర్, అదనపు కలక్టర్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి, స్థానిక తహసీల్దార్, ఎంపీడీఓ సభ్యులుగా ఉంటారు. ప్రత్యేక అధికారి జిల్లా పౌర సంబంధాల అధికారి పి. సీతారాం నాయక్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి బీరం సుబ్బా రెడ్డి, గిరిజన సంఘం నాయకులు శంకర్ నాయక్, చంద్రు నాయక్, వాల్యా నాయక్, గోవింద్ నాయక్, రాధ కృష్ణ, ఆంజనేయులు, అర్జున్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## ఎస్సి వర్గీకరణలో 57ఉప కులాలకు అన్యాయం



**మక్తల్ మేజర్ న్యూస్** ఎస్సి వర్గీకరణ ఎబిసి గ్రూపులో 57 ఉప కులాలకు జరిగిన అన్యాయంపై ఎస్సీ 57 ఉపకులాల హక్కుల పోరాట సమితి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు హొలీయా దాసరి అకుల రామచంద్రుడు శుక్రవారం ఒక ప్రకటనలో ఖండించారు. తెలంగాణ ప్రభూత్వం ఈ నెల 4న ఎస్సీ 59 కులాలను ఏబీసీ మూడు గ్రూపులుగా విభజించడము జరిగిందని, కాని ఈ వర్గీకరణలో ఎస్సీలలో ఉన్నా 57 ఉప కులాలకు తీవ్రమైన అన్యాయము జరిగిందని, ఈ వర్గీకరణ కేవలం ఒక మాదిగ, మాలలుకు తప్ప మిగతా 57 కులాలకు ఎలాంటి ప్రయోజనం లేదని, ఈ వర్గీకరణలో 57 ఉపకులాల జనాభా చాల తక్కువగా చూపించినారని, ఎస్సీ వర్గీకరణపై నియమించిన జస్టిస్ షమియ్ అక్తర్ తెలంగాణలో ఎక్కడ కూడా క్షేత్ర స్థాయిలో పర్యాటించలేదని, ఎస్సీ 57 ఉపకులాలు ఎలాంటి జీవనం గడుపుచున్నారు, వారి అర్థిక, విద్యా, రాజకీయంగా ఎలాంటి స్థితిలో ఉన్నారో కూడా తెలుసుకోలేపోయినారని, వారు కేవలం తెలంగాణలోని ఉమ్మడి జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయంలో కూర్చుని అన్ని సంఘాల కుల నాయకులతో వినతి పత్రాలు స్వీకరించారే తప్ప ఎలాంటి క్షేత్రస్థాయి పర్యటన చేయలేదని, ఉప కులాలు ఎంత వెనుక బడి వున్నావో గుర్తించలేకపోయారని, ఈ వర్గీకరణ కేవలం ఒక మాదిగ, మాల కులాలను బాగుచేయటనికి తప్ప, మిగతా 57 కులాకు ఎలాంటి ప్రయోజనం చేకుర్చేవిగా లేదని అన్నారు.జస్టిస్ షమీమ్ అక్తర్ ఒక తప్పుడు నివేధికను తయారుచేసి ప్రభుత్వానికి సమర్పించినారని, వీరు ప్రభూత్వన్ని తప్పు దోవ పట్టించి మాదిగ, మాలాలకు లాభం చేకూర్చారని అనడానికి ఒక ఉదాహరణ అన్నారు. హొలియా దాసరుల జనాభాను, అదేవిదంగా ఎస్సీ 57 ఉప కులాల జనాభాను చాల తక్కువగా చూపించానారని ప్రభుత్వం దీనిపై మరొకసారి పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ 57 కులాల నారాయణపేట జిల్లా కమిటి గౌరవ అధ్యక్షులు ఉసేనప్ప మాదాసి కురువ, అధ్యక్షులు పొర్ల లింగప్ప, ఉపాధ్యక్షులు పున్నమి రాములు,చెరుకుపల్లి కొండన్న, సిరిగిరి పెద్ద ఎల్లప్ప, గోపి దొంబర, బుడగ జంగం తిరుపతయ్య, ఆంజనేయులు, మాదిగదాసు, ప్రధాన కార్యదర్శి వాటం ప్రకాష్ హొలియ దాసరి, ప్రచార కార్యదర్శి వాటం రాంబాబు, బగ్గరాజు, మణికొండ శ్రీను, సిట్ల చెన్నదాసు, బాలాదాసు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ సమావేశాలో బిసి బిల్లు ప్రవేశపెట్టాలి - బిసి జాగృతి సేన ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వెంకటేష్ యాదవ్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** దేశ జనాభా లో దాదాపు 80శాతం ఉన్న బీసీలకు కేంద్రప్రభుత్వం ఫిబ్రవరి ఒకటో తారీకు ప్రవేశపెట్టిన 50లక్షలకోట్ల పైచిలుకు వార్షిక బడ్జెట్ లో కేవలం 2500కోట్లు కేటాయించి బిసిలను మరోమారు మోసం చేసిందని బిసి జాగృతిసేన ఉమ్మడి జిల్లాఅధ్యక్షులు వెంకటేష్ యాదవ్ కేంద్రప్రభుత్వం తీరు పై మండి పడ్డారు, నారాయణ పేట్ జిల్లా కేంద్రం లో శుక్రవారం నాడు పాత్రికేయులతో మాట్లాడుతూ వెంకటేష్ యాదవ్ మాట్లాడుతు, భారత దేశంప్రపంచం లోఆర్థికంగా అభివృద్ధి చెందిన దేశాలలో మూడో స్థానం లో వెళ్తుందని జోష్యం చెబుతున్న ప్రధాని కి బిసిలు అభివృద్ధి చెంద కుండా దేశంఅభివృద్ధి చెందిదన్న విషయం తెలియదా అని ప్రశ్నించారు, కేంద్రం లో ఏ పార్టీ అధికారం లోఉన్నా సంపద సృష్టించే యంత్రాలుగా ఓట్లేసే మర మనుషులు గా చూస్తున్నారు తప్పా కనీసం మనుషులు గా గుర్తించడం లేదని అన్నారు, ఎన్నికలసమయంలో బిసినని చెప్పుకునే ప్రధాని మోడీహయాంలో కూడా బీసీలకు ప్రభుత్వ, రాజకీయ, విద్యా, ఉద్యోగ, పారిశ్రామిక, ఉపాధి రంగాలలో అవకాశాలు కల్పించకపోవడం బీసీల పై ప్రధానికి ఉన్న చిత్త శుద్ధి కి నిదర్శనమని అన్నారు, ప్రస్తుతం నడుస్తున్న పార్లమెంట్ సమావే శాలో బిసి బిల్లు ప్రవేశపెట్టి త్వరలో చేపట్టిబోయే జనాభా గణన లో బిసి గణన చేపట్టాలని చట్ట సభలలో రిజర్వేషన్ లు కల్పించాలని కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## వెల్టూరు గ్రామంలో రథసప్తమి వేడుకల సందర్భంగా కొనసాగుతున్న జాత



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** అచ్చంపేటనియోజకవర్గం ఒప్పుకున్నంతల మండల పరిధిలోగల వెల్టూరు గ్రామంలో రథసప్తమి వేడుకల సందర్భంగా గ్రామంలో జాతర కొనసాగుతుంది. దాదాపు 5 రోజులుగా జరిగే ఉత్సవాలలో శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి బ్రహ్మోత్సవాల సందర్భంగా జాతరలో భక్తులు,పిల్లలు, పెద్దలు, అందరూ ఆనందంగా గడుపుతున్నారు.

## మూడు రోజుల శిక్షణ అద్భుతం - రాజాపూర్ మండల ఎస్సీ మహిళా రైతులు




**రాజాపూర్ మేజర్‌న్యూస్:** అఖిలభారత సమన్వయ పరిశోధన సంస్థ ఆధ్వ ర్యంలో ఇచ్చిన 3 రోజుల శిక్షణ అద్భుతమని రాజాపూర్ మండలం అగ్రహా రం పొట్లపల్లి మహిళా రైతులు పేర్కొన్నారు. అఖిలభారత సమన్వయ పరిశో ధన సంస్థ వారి ఆధ్వర్యంలో హైదరాబాద్ రాజేంద్రనగర్ ప్రొఫెసర్ జయ శంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఐసిఏఆర్-సివ ఎస్సీ సబ్ ప్లాన్ మహిళా సాధికారతకు సుస్థిరమైన వ్యవసాయ సాంకేతిక పద్ధతు లపై కమ్యూనిటీ సైన్స్, డీన్ డాక్టర్. డి. విజయలక్ష్మి 3 రోజుల శిక్షణ కార్య క్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. రాజాపూర్ మండల పరిధిలోని అగ్రహా రం పొట్లపల్లి, ముష్టిపల్లి, ఆండపూర్ గ్రామాలకు చెందిన దాదాపు 30 మంది ఎస్సీ మహిళలకు పుట్టగొడుగుల పెంపకం, వర్మి కంపోస్ట్ తయారీ, ఏఐసిఆర్ పి సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించారని, మహిళలు సొంతంగా వ్యాపారం చేస్తూ కుటుంబానికి అండగా నిలవాలని, మహిళలు స్వయం శక్తితో ఎదగాలని ఈ శిక్షణలో సూచించినట్లు వారు పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు సూచికల బోర్డ్స్ ఏర్పాటు : ఎస్ఐ వై.భాగ్యలక్ష్మిరెడ్డి




**మక్తల్ మేజర్ న్యూస్ :** జిల్లా యస్.పి యోగేష్ గౌతమ్ ఉత్తర్వుల మేరకు జాతీయ రహదారి 167 పై రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు. శుక్రవారం మక్తల్ లోని బస్టాండ్ ఏరియాలో, బొందలకుంట గ్రామ క్రాస్ రోడ్డు వద్ద జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల నివారణకు సూచికలను, స్పీడ్ బ్రేకర్స్, బరికేట్స్ ఏర్పాటు చేసి వాహనదారులకు స్పష్టంగా కనిపించే విధంగా చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, వాహనాలు నడిపించే సమయంలో రహదారిపై సైన్ బోర్డ్స్ గమనిస్తూ వాహనాలు నడపాలని, మితి మీరిన వేగంతో వాహనాలు నడపరాదని తెలిపారు. వాహనదారులు సీట్ బెల్టు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని తెలిపారు.

## వేసవి శిబిరం కరపత్రాలు విడుదల



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిభిరాల కరపత్రాలను శుక్రవారం విడుదల చేశారు. స్థానిక కృష్ణగోకులం కళాశాలలో ట్రస్మా నాయకుల చేతుల మీదుగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏప్రిల్ 25 నుండి మే 25 వరకు, నారాయణపేట జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రయివేట్ పాఠశాలలోని 6వ తరగతి నుండి 8 వ తరగతి విద్యార్థులను లేజిక్, ల్యాంగ్వేజ్, లైఫ్ స్కిల్స్ లలో శిక్షణ, కల్చరల్, కార్యక్రమాలలో 30 రోజుల పాటు అవగాహన ఇచ్చి సర్టిఫికెట్ లను అదజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎండి ఖదీర్, రాజేష్ కుమార్, కోశాధికారి భరత్, ఆ సంస్థ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇంచార్జి బాలకృష్ణ, నారాయణపేట జిల్లా ఇంచార్జి పవన్ కళ్యాణ్, మండల ఇంచార్జ్ భీమేష్ పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత పోస్టర్ విడుదల చేసిన ఎమ్మెల్యే



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మానవతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రోడ్డు భద్రత పోస్టర్ ను స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరు పాటించాలని సూచించారు, ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్, సీఐ నాగార్జున, ఎస్సై మాధవరెడ్డి, మానవతా ఫౌండేషన్ సభ్యులు డాక్టర్ రమ్య, డాక్టర్ శరత్, నాయకులు ఆనంద్ కుమార్, అశోక్ రెడ్డి, భూపతి రెడ్డి, సంజీవ్ యాదవ్, రమ కాంత్ రెడ్డి, సంతు యాదవ్, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, తదితరులు ఉన్నారు.

## చారగొండ నిర్వాసితులను ఆదుకోవాలి



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** చారకొండ గ్రామంలో రోడ్డు వైండింగ్ పేరుతో అక్కడ అనేక సంవత్సరాలుగా ఇల్లు కట్టుకొని జీవిస్తున్న పేదల ఇళ్ళను వారికి నోటీసు లేకుండా కూలగొట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ,సిపిఎం నాయకులు పేర్కొన్నారు. నిరుపేదలైన ఆ బాధితులకు వెంబడే నిర్వాసిత కేంద్రాన్ని ఏర్పాటు చేసి తాత్కాలిక ఉపశమనం కలిగించాలని, దీనితోపాటు 2013 ఇవాళ చట్టం ప్రకారం ఇల్లు కోల్పోయిన వాళ్ళందరికీ 150 గజాల స్థలం కేటాయించి ఇల్లు కట్టించడం డిమాండ్ చేశారు, లేనియెడల ఇళ్లస్థలంతోపాటు 50 లక్షల రూపాయలు ఇల్లు కట్టుకోవడానికి ప్రభుత్వమే తక్షణం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నిర్వాసితులతో కూడిన సిపిఎం నాయకత్వం ఆర్డిఓ శ్రీను నాయక్ కు వినతిపత్రం అందజేశారు, సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ ఉండడానికి ఇల్లు కట్టుకోవడానికి బట్ట ఇవ్వాల్సిన కనీస బాధ్యత ప్రభుత్వానికి ఉన్నదని, కానీ ఉన్న ఇల్లు కూల్చి దిక్కు లేని వారిగా చేసిందని మండిపడ్డారు, వారికి సరియైన న్యాయం జరిగే వరకు బాధితుల వెంబడే ఎర్రజెండా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు ఏపీ మల్లయ్య, సి ఆంజనేయులు, బాలస్వామి, బాల్ రెడ్డి, కిషోర్ , చెన్నయ్య, నల్ల కిరణ్, గ్యార రాజు, కవిత, లింగమయ్య, లాలమ్మ, శివాని, తదితరులు ఉన్నారు.

## దర్గాను దర్శించుకున్న ఎమ్మెల్యే



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి మండల పరిధిలోని జీడిపల్లి గ్రామంలో హజ్రత్ ఖాజాబందే నవాబ్ ఉర్సు ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్, స్థానిక నాయకులతో కలిసి దర్గాను దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆనంద్ కుమార్, అశోక్ రెడ్డి, భూపతి రెడ్డి, సంజీవ్ కుమార్ యాదవ్, సంతు యాదవ్, రమకాంత్ రెడ్డి, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, రాములు నాయక్, ముస్లిం సోదరులు తదితరులు ఉన్నారు.

## ప్రారంభమైన వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాలు



**నవాబుపేట్ మేజర్ న్యూస్** మండల పరిధిలోని కారుకొండ గ్రామంలో శ్రీశ్రీశ్రీ వీరభద్ర స్వామి వైభవోపేతమైన బ్రహ్మోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యే 7వ, తేదీ రాత్రికి,శనివారం తెల్లవారుజామున అగ్నిగుండం, స్వామి వారి పల్లకి సేవ. 8వ,తేదీ శనివారం పార్వతి పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం 9వ,తేదీ ఆదివారం శకటోత్సవం (బండ్లు తిరుగుట) 10వ, తేదీ సోమవారం దోపు. 11వ, తేదీ మంగళవారం మహామంగళహారతి, వంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, స్వామి ఆశీస్సులు పొందాలని ఆలయ అర్చకులు శ్యామలయ్య తెలిపారు.

# భయం వీడితేనే భవిష్యత్తు గొప్పగా ఉంటుంది

### - వ్యక్తిత్వ వికాస నిపుణుడు వెంకటేశ్వర్లు ఎలిమశెట్టి




**జడ్చర్ల మేజర్ న్యూస్ :** భయం వీడితేనే భవిష్యత్తు గొప్పగా ఉంటుందని, ఒత్తిడికి ఏమాత్రం గురి కాకుండా విద్యార్థులంతా ఏకాగ్రతతో చదువుకోవాలని వ్యక్తిత్వ వికాస నిపుణుడు వెంకటేశ్వర్లు ఎలిమశెట్టి తెలిపారు. మండల పరిధిలోని కోడుగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు శుక్రవారం పరీక్షలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇంపాక్ట్ ట్రైనర్ , వ్యక్తిత్వ వికాస నిపుణులు ఎలిమి శెట్టి వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ సమయాన్ని సమర్థవంతంగా వినియోగించుకొని లక్ష్యాలను చేరుకోవడానికి నిరంతరం ప్రయత్నం చేయాలన్నారు. తల్లిదండ్రులు పెద్దలను గౌరవిస్తూ బాధ్యతాయుతమైన జీవనశైలి అలవర్చుకొని గొప్ప లక్ష్యంతో ముందుకెళ్లాలన్నారు. విద్యార్థులు చదివిన విషయాలను గుర్తుంచుకోవడంలో విఫలం కావడానికి కారణాలు వివరిస్తూ ఏకాగ్రతను పెంచుకొని పరీక్షల్లో మంచి మార్కులు ఏ విధంగా పొందాలో వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మారేపల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదిగి పాఠశాలకు, కుటుంబానికి మంచి పేరు తేవాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు షాహినాపర్వీన్, కృష్ణయ్య, అమరేందర్ రెడ్డి, శశిధర్, శరణప్ప, అనసూయ, అబ్దుల్ బారి, గోవర్ధన్, ఆంజనేయులు, మల్లికార్జునలింగం, కృష్ణ, తాహేర్, అంజలీదేవి, రవికుమార్, అశోక్, లావణ్య పాల్గొన్నారు.

# సేవాలాల్ జయంతి బ్రోచర్ విడుదల



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** శుక్రవారం పట్టణ కేంద్రంలోని రామావాత్ పంతు నాయక్ గిరిజన భవన్ లో సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవం సందర్భంగా గిరిజన విద్యార్థి సేవా సంఘం ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే రథోత్సవ ర్యాలీ మరియు రక్తదాన శిబిరం సంబంధించిన బ్రోచెర్ ను తెలంగాణ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ మరియు ఏ ఐ సి సి ఆదివాసి కాంగ్రెస్ వైస్ చైర్మన్ డాక్టర్ తేజవాత్ బెల్లయ్య నాయక్ ,ఆదివాసి కాంగ్రెస్ కమిటీ ప్రత్యేక రాజకీయ శిక్షకుడు రాహుల్ బాల్ ,ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా డీసీసీ ఆదివాసి కాంగ్రెస్ చైర్మన్ విస్లావత్ లింగం నాయక్ చేతుల మీదుగా బ్రౌచర్‌ను ఆవిష్కరించారు. మహబూబ్నగర్ జిల్లా గిరిజన విద్యార్థి సేవా సంఘం కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ తేజవాత్ బెల్లయ నాయక్‌ను శాలువాతో సన్మానించారు. జీవీఎస్ ఎస్ అధ్యక్షులు రామావత్ రవి రాథోడ్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రఘువీర్ సింగ్, రామచందర్ నాయక్, గోర్ సిక్వాడి,సంతోస్ చౌహాన్, మహబూబ్నగర్ జిల్లా గోర్ సేనా అధ్యక్షులు పాత్లవత్ పురందాస్, జీవి ఎస్ ఎస్ సభ్యులు మోహన్ నాయక్ నరేష్ నాయక్ అరుణ్ చౌహన్ వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ చారిత్రక వైభవం దేవరకొండ దుర్గం

### - సీనియర్ ఉపన్యాసకులు సుభాషిణి




**పాలమూరు మెజర్‌న్యూస్:** రేచర్ల వెలమల శౌర్యప్రతా పలకు నిలువెత్తు ప్రతిరూపంగా నిలిచిన "దేవరకొండ దుర్గం "చారిత్రక వైభవంగా నేడు తరగతి గదుల్లో ప్రతిధ్వనించిందని ప్రభుత్వ ఎం.వి.ఎస్ ఆర్ట్స్ కళాశాల సీనియర్ ఉపన్యాసకులు సుభాషిని అన్నారు. గురువారం ఎం.వి. ఎస్. ప్రభుత్వ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో 'దేవరకొండ దుర్గం – వైభవం ' అనే అంశం పై అంతర్జాల దృశ్య శ్రావణ మాధ్యమం ద్వారా నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్య వక్తగా పాల్గొని ప్రసంగించారు. దేవరకొండ దుర్గం చరిత్ర, సంస్కృతి, విశిష్టత, పూర్వ వైభవం అంశాలను పవర్ పాయింట్ ద్వారా విద్యార్థులకు వివరించారు. విద్యార్థులతో వివిధ శీర్షికలతో వాళ్ళ ఊరి చరిత్రను, ఆ ఊరి విశిష్టతను రాయించారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. సాంకేతికత పద్ధతులతో బోధించడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ డా.పద్మావతి అభినందించారు. తెలుగు శాఖాధ్యక్షులు డా.కె.కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డాక్టర్. రాఘవేంద్ర రావు, స్వరూప, స్వప్న, గోవర్ధన్,మారెప్ప,జనార్దన్ పాల్గొన్నారు.

# ఈ నెల 12 నుండి ఆదివాసీ గిరిజనులకు ఉమ్మడి జిల్లా శిక్షణ కార్యక్రమం

### - రాష్ట్ర కాంగ్రెస్ ఆదివాసీ విభాగం, ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్



**పాలమూరు మేజర్‌న్యూస్:** ఆదివాసీ గిరిజనులను నాయకులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈనెల 12 నుంచి 14 వరకు ప్రత్యేకశిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర కాంగ్రెస్ ఆదివాసీ విభాగం అధ్యక్షులు, రాష్ట్ర గిరిజనాభివృద్ధి సంస్థ చైర్మన్ బెల్లయ్య నాయక్ అన్నారు. మహబూబ్‌నగర్ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని కొల్లాపూర్ నియోజకవర్గం సోమశిలలో ఉమ్మడి జిల్లాలో జరిగే కార్యక్రమానికి ప్రతి మండలం నుంచి ఇద్దరు ఆదివాసీ గిరిజన నాయకులు పాల్గొంటారని తెలిపారు. రాజ్యాంగప్ రమైన హక్కులు, అమలు, లోపాలు, గిరిజన సంస్కృతిపై జరుగుతున్న దాడిఅంశాలపై శిక్షణ ఉంటుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న పథకాలను వివరిస్తామన్నారు. ప్రారంభోత్సవంలో మంత్రి జూపల్లి కృష్ణరావు, చివరిరోజు ఉమ్మడి జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఇన్చార్జ్ మంత్రి దామోదరం రాజనర్సింహ హజరవుతారని తెలిపారు. ఏఐసీసీ నాయకులు కొప్పుల రాజు, ఆలిండియా ఆదివాసీ కాంగ్రెస్ చైర్మన్ శివాజీరావుమోగే సైతం పాల్గొంటారని చెప్పారు. అదివాసీ విభాగం ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ లింగం నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, ఏఐసీసీ ట్రైనర్ రాహుల్ బాల్, జిల్లా ఆదివాసీ కాంగ్రెస్ అధ్యక్షులు లింగంనాయక్. శిక్షణ ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ కోట్యనాయక్, రాష్ట్ర కోఆర్డినేటర్ గణేష్ నాయక్, టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్ అఖ్తర్ పాల్గొన్నారు.

## మిడ్జిల్ టౌన్‌లో పల్లె వెంచర్‌పై హైకోర్టులో కేసుపెండింగ్ గ్రామపంచాయతీ ద్వారా ఎలాంటి అనుమతులు ఇవ్వొద్దు - పంచాయతీ కార్యదర్శికి ఫిర్యాదు



**మిడ్జిల్ మేజర్ న్యూస్** :మిడ్జిల్ మండల కేంద్రంలో 36/1. ఎ 8. 24 .గు. భూమిలో పల్లె వెంచర్ పేరుతో వెంచర్ చేయడం జరిగినది. ఈ వెంచర్లో సంబంధించిన సర్వేనెంబర్ 36/1లో 2019 లో హైకోర్టు –తెలంగాణ లో కేసు పెండింగ్ ఉన్నది. ఈ భూమి విషయంలో గతంలో నాల కన్వర్షన్ కోసం ఆర్డిఓకి అప్లికేషన్ పెడితే రిజెక్ట్ చేయడం జరిగినది. ఈ భూమిలో ధరణి వచ్చిన తర్వాత అక్రమంగా నాల కన్వర్షన్ చేయించుకోవడం జరిగినది. దీనికి హైకోర్టులో ఫేస్ పెండింగ్ ఉన్నందువలన ఈ వెంచర్ లో ఎలాంటి గ్రామపంచాయతీ అనుమతులు ఇవ్వరాదని టెనన్సీ వారసులైన బరిగెల బాలయ్య, దానయ్య, పంచాయతీ కార్యదర్శి సాయన్న కి ఫిర్యాదు చేయడమైనది.

## దేపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల క్షేత్రస్థాయి పరిశీలన



**నవాబుపేట్ మేజర్‌న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం" ఇందిరమ్మ ఇండ్లు" మండల పరిధిలోని దేపల్లి గ్రామపంచాయతీ, 105 ఇల్లు మంజూరై"ఇందిరమ్మ నమూనా ఇండ్ల"గ్రామంగా ఎంపికైన నేప థ్యంలో, శుక్రవారం తహసీల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో జయరాం నాయక్ లు సంయుక్తంగా దేపల్లి" ఇందిరమ్మ ఇండ్ల క్షేత్రస్థాయి సూపర్ పరిశీలన" నిర్వ హించారు. కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ, మా గ్రామాన్ని"ఇందిరమ్మ నమూనా ఇండ్ల" గ్రామంగా ఎంపిక చేసినందుకు, తెలంగాణ ప్రభుత్వానికి, జడ్చర్ల శాసనసభ్యులు అనిరుద్ రెడ్డి, డిసిసి మాజీ అధికార ప్రతినిధి దుష్యంత్ రెడ్డిలకు ధన్యవాదాలఅని, వారి సహాయ సహకారాలతో మండలంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకుంటామని అన్నారు. ఈకార్యక్రమంలో ఆర్ఐ కిరణ్ కుమార్, ఏపీవో జ్యోతి, పంచాయతీ కార్యదర్శి తాజుద్దీన్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## సి.బి.ఎం చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో విద్యార్థులకు కొనసాగుతున్న ఉచిత అన్నదాన కార్యక్రమం



**అచ్చంపేట మేజర్ న్యూస్:** అచ్చంపేట పట్టణంలో ప్రభుత్వ బాలురు మరియు బాలికల జూనియర్ కళాశాలల్లో సిబిఎం ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ చిక్కుడు అనురాధ ఆధ్వర్యంలో వేసవివార్షిక సంవత్సరంలో విద్యార్థులు, విద్యార్థినిలకు, పరీక్షలు దృష్టిలో పెట్టుకొని సి.బి.ఎంట్రస్టు ఆధ్వర్యంలో పేద విద్యార్థిని, విద్యార్థులకు,ఉచిత మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం కొనసాగుతుంది. విద్యార్థులు ఇంటర్ పరీక్షల్లో మంచి జ్ఞానం సాధించి అత్యధిక మార్కులతో ప్రభుత్వ కళాశాలకు విద్యార్థులు మంచి పేరు నిలబెట్టి ఉన్నత స్థానంలో ఉండాలని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సతీమణి సిపిఎం ట్రస్ట్ చైర్పర్సన్ డాక్టర్ అనురాధ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిబిఎం ట్రస్టు సభ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి,షాది ముబారక్ చెక్కులు పంపిణీ



**గుండుమాల్ మేజర్ న్యూస్ :** గుండుమాల్ మండల కేంద్రంలో కళ్యాణ లక్ష్మి, షాది ముబరక్ చెక్కులు పంపిణీ చేసిన కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ %ఐ%పార్టీ ఇంచార్జ్ ఏనుముల తిరుపతి రెడ్డి శుక్రవారం రైతు వేదిక దగ్గర ఏర్పాటు చేసిన సమావేశంలో 24 కళ్యాణ లక్ష్మి చెక్కులు,2 షాది ముబారక్ చెక్కులు,9 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్దిదారులకు అందించడం జరిగింది. కొడంగల్ నియోజకవర్గ కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, తహసీల్దార్ భాస్కర్ స్వామి, వ్యవసాయ అధికారి రేష్మ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ రామేశ్వరమ్మ, రికార్డు అసిస్టెంట్ పాండు %జూఖఎం% ఛైర్మన్ ముద్ది బిములు, మాజీ ఎంపీపీ మధుకర్ రావ్,కాంగ్రెస్ పార్టి మండల అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## ఒక ఎకరం భూమి నిరుపేదల ఇండ్ల కోసం పట్టభూమి ఉచితం



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కందెన్ పల్లి గ్రామంలో ఉన్న నిరుపేద కుటుంబాల కోసం మా సొంత పట్టా భూమి పొగదొడ్డి శివారులోని మా అమ్మ పేరుపై ఉన్న ఒక ఏకారం భూమిని మా గ్రామ నిరుపేదలు ఇండ్లు కట్టుకోవడానికి ఉచితంగా ఇస్తానని పట్టాదారుని కుమారుడు శంకర్ రెడ్డి శు క్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల కోసం ఇందిరమ్మ ఇండ్లు మంజూరైతే మా గ్రామములోని నిరుపేదల కోసం ఇండ్లు నిర్మించుకోవడానికి ఒక ఏకారం భూమిని మా అమ్మ పేరుపై ఉన్న మా గ్రామ నిరుపేదలకు ఇండ్ల కోసం ఉచితంగా ఇస్తామని ఆయన పేర్కొన్నారు.

# అచ్చంపేట పట్టణంలో బొడ్రాయి పున ప్రతిష్ట కార్యక్రమం

### - పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ దంపతులు



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణంలో శుక్రవారం బొడ్రాయి పున ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ రామకృష్ణ దంపతులు హాజరయ్యారు. శు క్రవారం దశమి ఉదయం శుభ ముహూర్తం న అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ దంపతులు పట్టణ మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు దంపతులు పట్టణానికి సంబంధించిన పెద్దలు, కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, పట్టణంలోని అన్ని కులాల సంఘాల పెద్దలు, ప్రజాప్రతినిధులు, అందరి సమక్షంలో అచ్చంపేట పట్టణానికి సంబంధించిన పున ప్రతిష్ట భూమి పూజ కార్యక్రమం మరియు పోచమ్మ గుడి పున్న నిర్మాణానికి ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ శంకుస్థాపన పూజా కార్యక్రమం నిర్వహించారు. అచ్చంపేట పట్టణంలో బొడ్రాయి పున :ప్రతిష్ట కార్యక్రమానికి శంకుస్థాపన కార్యక్రమం...పాల్గొన్న ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ దంపతులు.. ధశమి శుక్రవారం నాడు ఉదయం శుభ ముహూర్తం 5:30, నిమిషాలకు, గౌరవ శాసనసభ సభ్యులు దంపతులు మరియు అచ్చంపేట పట్టణానికి సంబంధించిన గౌరవ పెద్దలు %ౘ% మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు దంపతులు మరియు కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు. హరిచంద్ర. పూకల మనోహర్. భ్రమరాంబ టెంపుల్ అధ్యక్షులు పోకల శ్రీధర్. ప్రధాన కార్యదర్శి సతీష్, కోశాధికారి, వెంకటేష్. భ్రమరాంబ టెంపుల్ మాజీ అధ్యక్షులు , నల్ల శ్రీనివాసులు,పట్టణంలోని అన్ని కుల సంఘాలకు పెద్దలు, ప్రజా ప్రతినిధులు అందరి సమక్షంలో అచ్చంపేట పట్టణానికి సంబంధించిన బొడ్రాయి ప్రతిష్టాపన భూమి పూజ కార్యక్రమం మరియు, పోశమ్మ,గుడి పునర్నిర్మాణానికి భూమి పూజ శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

# పది పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించాలి

### - మండల విద్యాశాఖ అధికారి బషీర్ అహ్మద్



**లింగాల, మేజర్ న్యూస్:** తరగతి వార్షిక పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేలా విద్యార్థులను అన్ని విధాలుగా సన్నద్ధం చేయాలని మండల విద్యాశాఖాధికారి బషీర్ అహ్మద్ అన్నారు. శు క్రవారం లింగాలలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆకస్మికంగా తనిఖీ చేసి బోధన సిబ్బందితో సమావేశమై పదో తరగతి పరీక్షలు సన్నదత– ఉన్నతి లక్ష్యం తదితర అంశాలపై సూచనలు చేశారు. ప్రతి విద్యార్థికి అర్థమయ్యే రీతిలో, వారు ఆకళింపు చేసుకునేలా నాణ్యమైన బోధన అందించాలని అన్నారు. టెన్త్ విద్యార్థులు తమ సామర్థ్యాలను మెరుగుపర్చుకునేలా ప్రతి విద్యార్థి వారీగా చిత్తశుద్ధితో కృషి చేయాలని అన్నారు. ఆయా సబ్జెక్టులలో వెనుకబడి ఉన్న విద్యార్థులను గుర్తిస్తూ, అలాంటి వారిపట్ల ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలన్నారు. ముఖ్యంగా ఆంగ్లం,గణితం, సామాన్య శాస్త్రం సబ్జెక్టులలో విద్యార్థుల సామర్థ్యాలను గమనిస్తూ, ప్రతి ఒక్కరూ వార్షిక పరీక్షలను సమర్థవంతంగా ఎదుర్కొని అత్యుత్తమ మార్కులు సాధించేలా ఉపాధ్యాయులు చొరవ చూపాలని అన్నారు. ప్రత్యేక తరగతులను నిర్వహిస్తూ నాణ్యమైన విద్యను బోధించేలా చొరవ చూపాలన్నారు.విద్యార్థుల్లో సామర్థ్యాలను పెంపొందిస్తే, వారు ఉన్నత విద్యను అభ్యసించేందుకు దోహదపడుతుందన్నారు. విద్యార్థులకు అందించే ఆహారం కలుషితం కాకుండా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని, నిర్దేశిత మెనూ ప్రకారంగా పోషక విలువలు, నాణ్యతతో కూడిన ఆహారం అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** ఈనెల 15వ తేదీన నిర్వహించనున్న గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ 286వ జయంతి ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్ లను స్పీకర్ గడ్డం ప్రసాద్, ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఆవిష్కరించారు. మండల పరిధిలోని పోలేపల్లి సెజ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉత్సవ కమిటీ కన్వీనర్ వడిత్యా రమేష్ నాయక్ మాట్లాడుతూ గిరిజన విద్యార్థి సంఘం,లంబాడి హక్కుల పోరాట సమితి, సంత్ శ్రీ సేవాలాల్ జయంతి, ఆలయ కమిటీ, గిరిజన సంఘాల సమైఖ్య జడ్చర్ల ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సంత్ శ్రీసేవాలాల్ మహారాజ్ బంజారాల ఆరాధ్య దైవమని, జడ్చర్ల నియోజకవర్గ కేంద్రంలో సిగ్నల్ గడ్డ, ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో,అంబేద్కర్ భవన్ ఎదురుగా సేవాలాల్ భవనం కొరకు 1000 గజాల స్థలాన్ని కేటాయించి సేవాలాల్ భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని స్పీకర్ను, ఎమ్మెల్యేను కోరుతూ వినతి పత్రం అందజేశారు. అదేవిధంగా సిగ్నల్ గడ్డపై బాబాసాహెబ్ అంబేద్కర్,మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాల పక్కనే సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని ప్రతిష్టించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వద్యావత్ రమేష్ నాయక్, లోకేష్ నాయక్, 9వ వార్డ్ కౌన్సిలర్ చైతన్య చౌహాన్, సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు గోపాల్ నాయక్, ప్రధాన కార్యదర్శి రాంచందర్ నాయక్, కోశాధికారి రాజు నాయక్, కార్యదర్శులు వెంకటేష్, బాలకోటి,రమేష్ నాయక్,రాజు నాయక్ పాల్గొన్నారు.

# ఘనంగా శివ స్వాముల మహా పడి పూజ



**కోయిల్‌కొండ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని దమాయపల్లి గ్రామంలో శుక్రవారం ఘనంగా జ్యోతిర్లింగాల ద్వాదశి మహాపడిపూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దమాయపల్లి గ్రామ శివ స్వాములు నిర్వహించిన మహా పడిపూజ ను శివ స్వాముల గురు స్వామి కనాయపల్లి శివకుమార్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. శివలింగానికి ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకం, నైవేద్యం సమర్పించారు. గ్రామంలో నిర్వహించిన జ్యోతిర్లింగాల ద్వాదశి మహా పడిపూజ కార్యక్రమానికి మండలం నుంచే కాకుండా ఇతర మండలాల నుంచి శివ స్వాములు భారీ సంఖ్యలో హాజరై శివనామ స్మరణ జపించడంతో గ్రామమంతా శివమయ మైపోయింది. శివ స్వాములు ఆడిపాడుతూ, భజన సంకీర్తనలు చేయడంతో ఆప్రాంతమంతా ఓంకార నినాదం తో మారుమోగిపోయింది. మహా పడి పూజా కార్యక్రమానికి వచ్చి వెళ్లిన భక్తులందరికీ నిర్వాహకులు పెద్ద ఎత్తున అన్నదానం గావించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు వినయ్ కుమార్, హెూటల్ యాదయ్య, దమాయపల్లి సత్యం, కృష్ణ ప్రభ, వింజమూర్ రాఘవేందర్ రెడ్డి, నర్వ రమేష్, నాగరాజు, చంద్రశేఖర్, హర్షవర్ధన్, బి యాదగిరి, పి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ల మధ్యలో ఉన్న పాడుపడ్డ ఇల్లును తొలగించిన శ్రీ హరి రాజు



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీ రంగాపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీలో ఇళ్ల మధ్యలో చాలా కాలంగా పాడుపడ్డ పాత ఇల్లు లోంచి విషపూరిత పాములు మరియు తేళ్లు వస్తున్నాయి ఆ పాత ఇల్లు ను తొలగించమని శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి జె ఆశన్న తెలుపగా శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ హరి రాజుకి తెలియజేయగా ఆయన వెంటనే స్పందించి తన సొంత ఖర్చులతో జేసీబీ మరియు ట్రాక్టర్లతో ఆ పాడుపడ్డ పాత ఇల్లు ను తొలగించడం జరిగింది. చెప్పిన వెంటనే స్పందించిన శ్రీ హరి రాజు మరియు జె ఆశన్న కు అంబేద్కర్ కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలియచేయడం జరిగింది.

## నాస్తిక మేళాకు తరలిన నాయకులు



**అమరచింత, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు జిల్లా నిడమర్రు చారువాక ఆశ్రమంలో జరగనున్న నాస్తిక మేళకు శుక్రవారం అమరచింత నుంచి గుంటూరు జిల్లాకు నాస్తిక సమాజం నాయకులు తరలి వెల్లారు. ఈనెల 8, 9 తేదీలలో జరిగే 32వ నాస్తిక మేళకు తరలి వెల్లారు. రెండు రోజుల పాటు జరిగే నాస్తిక సమాజ మహాసభలో మేధావులు, భౌతిక వాదులు, హేతువాదులు, సాంకేతిక పరిజ్ఞానం, మానవ పరిణామం, మూఢనమ్మకాలు అనే అంశాలపై సమగ్రంగా నాస్తిక సమాజ నాయకులు అవగాహన కల్పిస్తారని నాస్తిక సమాజం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జాకబ్, శ్రీరామ్ లు తెలిపారు ఇట్టి కార్యక్రమానికి రమేష్, ఎస్. రవి, కళానందం, సూరి, మహబూబ్, శేఖర్, తదితరులు తరలి వెల్లారు.

## ఎస్సి కులగణన సక్రమంగా చెప్పట్టాలి



**కోస్గి మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కులగణనలో ఎస్సిల కులగణనను సక్రమంగా, పారదర్శకంగా నిర్వహించాలని ఎస్సి రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సిబి వెంకటేష్ అన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఏసీఆర్పీ చేసిన విజ్ఞప్తిని పట్టించుకోక ఊహించినట్టుగానే ఎస్సిల జనాభా యొక్క సంఖ్యను తప్పుగా చూపించారని ఆరోపించారు. కులగణనలో ఒక్కరిని కూడా క్రైస్తవులుగా నమోదు చెయ్యకపోవడం ఖచ్చితంగా కుట్రేనని అన్నారు. ప్రతి గ్రామంలో ఎస్సి వాడలో చర్చి ఉంటుందని,ఎస్సి కులాల నుండి క్రైస్తవులు గా మరీనా వారిని బీసీ లలో ఎలా నమోదు చేస్తారని ప్రశ్నించారు. ఎస్సిల జనాభా ను మళ్ళీ లెక్కించలని ఎస్సి రిజర్వేషన్ పరిరక్షణ సమితి డిమాండ్ చేస్తుందని అన్నారు. ఎస్సిలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ దేవేంద్రప్ప, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సిబీ. వెంకటేష్, నారాయణ పేట జిల్లా అధ్యక్షులు పోకల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు శుక్రవారం స్వయం పరిపాలనదినోత్సవంను పురస్కరించుకుని ఉపాధ్యాయులుగా విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించారు. ఉపాధ్యాయ వృత్తి ఎంత పవిత్రమైనదో విద్యార్థులు తెలుసుకునేటట్లు అర్థమైందని తెలిపారు. పదవ తరగతి ఇంగ్లీష్ మీడియం విద్యార్థి జిల్లా కలెక్టర్‌గా, పదవ తరగతి ఇంగ్లీష్ మీడియం డీఈఓగా జాహీద్, ఎంఈఓగా హరినాయక్, ప్రధానోపాధ్యాయురాలుగా తేజశ్రీ, ఉపాధ్యాయులుగా రాణి, అప్సాన్, కీర్తన ప్రియా, జెస్సికా, తదితరులు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు.

## ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షుడిగా డాక్టర్ ఎం శేఖర్ మాస్టర్



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా తెలకపల్లి మండలం తాళ్లపల్లి గ్రామానికి చెందిన యువ కళాకారుడు నంది అవార్డు గ్రహీత గత 20 సంవత్సరాలుగా కళా రంగంలో చురుగ్గా పాల్గొని అవార్డు రివార్డులు అందుకున్న డాక్టర్ ఎం శేఖర్ మాస్టర్ ముదిరాజ్ ని తెలుగు వెలుగు సాహితీవేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షుడిగా నియమిస్తూ తెలుగు వెలుగు సాహితీ వేదిక చైర్మన్ పోలోజు రాజ్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు ఎం శేఖర్ పోలోజు రాజ్ కుమార్ కు ధన్యవాదాలు తెలిపారు.

# సంఘాల బలోపేతానికి సిఆర్‌పి వ్యూహం



**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** గ్రామాల్లో మహిళలకు అవగాహన కలిగించి మహిళా స్వయం సహాయక సంఘాలకు బలోపేతం చేసేందుకు సి.అర్.పి వ్యూహం కార్యక్రమం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుండి ప్రారంభం చేస్తున్నట్లు రాష్ట్ర గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సి.ఈ.ఓ దివ్య దేవరాజన్ అన్నారు శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సంఘాలబలోపేతంకు సి.అర్.పి.వ్యూహం కార్యక్రమం ప్రారంభ సమావేశం లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయితో కలిసి ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సి.అర్.పి.లు, త్రిపుర, గోవా,ఇతర రాష్ట్రాల్లో మహిళలకు సంఘాల ఏర్పాటు పై శిక్షణ నిచ్చారని అన్నారు. మనరాష్ట్రంలో మన ప్రాంతంలో సి.అర్.పి.లు గ్రామాల్లో మహిళా సంఘాల బలోపేతం చేసేందుకు సి.అర్.పి.వ్యూహం ప్రారంభం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో పాలమూరు మహా సమాఖ్య, స్తంభాద్రి మహా సమాఖ్య,ఓరుగల్లు మహా సమాఖ్య లకు చెందిన సి.అర్.పి.లకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. సి.అర్.పి.లు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని మహబూబ్ నగర్, గద్వాల, నారాయణ పేట, నాగర్‌కర్నూల్, వికారాబాద్, జిల్లాల్లో మహిళా సంఘాల ఏర్పాటు, ప్రోత్సాహం, బలోపేతం చేయుటకు 8 రోజులు కేటాయించిన జిల్లాలో గ్రామాలకు వెళ్లి అవగాహన,శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. గ్రామాల్లో మహిళలకు చాలా అంశాలపై అవగాహన తక్కువ,సంఘాల ఏర్పాటు తెలియదని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఐ.టి., పరిశ్రమల ఏర్పాటు,జి.డి.పి.లో ముందు స్థానం లో ఉన్నప్పటికీ మహిళలు, పిల్లల్లో పోషకాహార లోపం,ఎత్తు,బరువు తక్కువ ఉన్న పిల్లలు ఉన్నారని అన్నారు. స్వయం సహాయక సంఘాలలో 47 లక్షల మంది మహిళలు రాష్ట్రం లో సభ్యులుగా ఉన్నారని అన్నారు.మహిళా సంఘాలలో మహిళలు సంఘటితంగా గ్రూప్ గా ఉంటే ఏదైనా సాధించ వచ్చని అన్నారు. సమాజంలో సామాజిక సమస్యలు పరిష్కారం చేయవచ్చని అన్నారు. మహిళల పై హింస వంటి సమస్యలు బాధిత మహిళలకు తోడుగా మహిళలు ఐక్యంగా ఉంటేనే ఎదుర్కోవచ్చని తెలిపారు. సామాజిక సమస్యలు గురించి చర్చించి ముందుకు వెళ్లాలని అన్నారు.ప్రైవేట్ మైక్రో ఆర్థిక సంస్థల రుణం చక్ర వడ్డీ ఉచ్చులో పడకుండా మహిళలను ఆదుకోవాలని స్త్రీ నిధి,పబ్లిక్ సెక్టార్ బ్యాంక్ ద్వారా రుణం అందించాలని అన్నారు. గ్రామాల్లో ఇంకా 20 శాతం మహిళలు సంఘాల బయట అన్నారు. నిరుపేదలు,ఒంటరి, దివ్యాంగ మహిళలు, ఎస్.సి.,ఎస్.టి., మహిళలను అందరినీ గ్రూప్ లో చేర్పించాలని అన్నారు. ఇన్స్యూరెన్స్ భీమా, ప్రమాదభీమాల గురించి,పొదుపు గురించి పంచ సూత్రాలు పై అవగాహన కలిగించాలని అన్నారు. సంఘాల రికార్డ్స్ అన్ని ఖచ్చితంగా ఉండాలని, అద్దంలా ఉండాలని సూచించారు. రికార్డ్స్ సక్రమంగా ఉంటేనే లోన్ భీమా,ప్రమాద భీమా అందుతుందని అన్నారు. 8 రోజులు ప్రణాళిక ననుసరించి మహిళా స్వయం సహాయక సంఘాలకు శిక్షణా నందించి బలోపేతం చేయాలని అన్నారు. గ్రామాల్లో తిరిగి వారు పరిశీలించిన అంశాలు,జిల్లా కలెక్టర్ లకు రిపోర్ట్ అంద చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ సంఘాల బలోపేతం సి.అర్. పి వ్యూహం కార్యక్రమం మహబూబ్ నగర్ జిల్లా నుండి ప్రారంభం చేయడం సంతోషం గా ఉందని అన్నారు. తాను రాష్ట్ర పేదరిక నిర్మూలనా సంస్థలో సి.ఈ. ఈఓగా, డి.అర్.డి. ఏపి.డిగా పనిచేశానని, పేదరిక నిర్మూలనకు కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు.సంఘాలలో చేరిన మహిళలు వారి కుటుంబాన్ని బాగు చేసుకొని పిల్లలను చదివించడం ,గ్రామం లో సామాజిక సమస్యలు పరిష్కరించడం మహిళలు సంఘాలలో చేరేందుకు ప్రోత్సహిస్తాయని అన్నారు.స్వయం సహాయక సంఘాలు,గ్రామైక్య సమాఖ్య,మండల సమాఖ్య,జిల్లా సమాఖ్య,రాష్ట్ర సమాఖ్యలు బాగా పని చేసి దేశానికి ఆదర్శంగా రాష్ట్రాన్ని నిలవాలని అన్నారు.సి.అర్.పి.లు మహిళా సంఘాలు మొదలైన చోట మొదలు పెట్టీ తిరిగి సి.అర్.పి.వ్యూహం ద్వారా మరింత గా ముందుకు వెళ్లాలని అన్నారు. పలువురు సి.అర్.పి.లు,బుక్ కీపర్ లు స సంఘాల ఏర్పాటు, నిర్మాణం, పొదుపు, మహిళా శక్తి,బుక్ కీపింగ్ నిర్వహణ తదితర అంశాలను సమావేశం లో వివరించి అవగాహన కలిగించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, డైరెక్టర్ నవీన్,మహబూబ్ నగర్ డి.అర్.డి.ఓ నర్సింహులు,గద్వాల డి.అర్.డి. ఓ నర్సింగ రావు,వికారాబాద్ డి.అర్.డి. ఓ శ్రీనివాస్, నారాయణ పేట డి.అర్.డి. ఓ మొగిలప్ప, డి.అర్.డి.ఆర్ లు,అదనపు పి.డి.లు, ఏ.పి.ఎం.లు పాల్గొన్నారు

## 10న ప్రజాసంఘాల ధర్నా



**పాలమూరు మేజర్ న్యూస్ :** కేంద్రం ప్రభుత్వం ఫిబ్రవరి 1న ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో తెలంగాణ చేసిన అన్యాయంకు వ్యతిరేకంగా ఈ నెల 10 న హైదరాబాద్‌లో తెలంగాణ ప్రజా సంఘాల వేదిక ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నట్లు సీఐటీయూ, రైతు సంఘం నాయకులు తెలిపారు. గురువారం సీఐటీయూ జిల్లా కార్యాలయం ఎదురుగా ఆయా సంఘాల నాయకులు కిల్లె గోపాల్, ఏ రాములు, కురుమూర్తి, మోహన్, చంద్రకాంత్, రాజ్ కుమార్, ప్రశాంత్లతో కలిసి కేంద్ర బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ " తెలంగాణకు ద్రోహం బడాబాబులకు భోజ్యం " ధర్నా కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు గిట్టుబాటు ధరలను చట్టబద్ధం చేసే ఎమ్మెస్పీ చట్టం తెచ్చేది లేదని,నిధులు కేటాయించబోమని కేంద్ర బడ్జెట్లో స్పష్టంగా అర్థం అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతన్నలను మార్కెట్ శక్తుల దోపిడీకి వదిలేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి రెండు లక్షల కోట్లకు గాను కేవలం 86 వేల కోట్లు కేటాయించి చేతులు దులుపు కుందని విమర్శించారు. ఎఫ్డిఐని ప్రకటించి బీమా రంగాన్ని విదేశీ కార్పొరేట్ శక్తుల్లో చేతుల్లోకి పెట్టేందుకు సిద్ధమైందని, ప్రజల సొమ్మును విదేశీ కమిటీలకు అప్పగించడం దుర్మార్గమన్నారు. కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలు మానుకోవాలని, విద్యకు 6శాతం కేటాయించాలని, ఆహార సబ్సిడీ పెంచి, ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయాలని తదితర డిమాండ్లతో జరిగే ధర్నాను ప్రజలంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కరపత్రం విడుదల చేసిన వారిలో గాలన్న, ఖయ్యూం , సత్తయ్య , భరత్, రమేష్ ఉన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన జిల్లెల ఆదిత్య రెడ్డి



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ మండల కేంద్రం తాటిపాముల గ్రామానికి చెందిన బొజ్జమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకున్న ఏఐపిసి స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల ఆదిత్యరెడ్డి వారి మృతికి సంతాపం తెలియచేయడం జరిగింది అలాగే వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది అని వారు తెలియజేయడం జరిగింది. అలాగే ఆదిత్యరెడ్డి ఆదేశాల మేరకు శ్రీరంగాపూర్ మండల్ అధ్యక్షులు బి రాములు యాదవ్ తెలిపాగా కుటుంబనికి వారు 5000 ఆర్థిక సహాయంగా పంపిన డబ్బుని మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి రాములు యాదవ్,గ్రామ అధ్యక్షులు కురుమన్న, సింగల్ విండ్ డైరెక్టర్ వాసుదేవ్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు యోగా రెడ్డి, సీనియర్ నాయకులు వెంకటయ్య,ఎస్టీ సెల్ నాయకులు సూక్య నాయక్, కాంగ్రెస్ నాయకులు గొల్ల మన్యం, తదితరులు పాల్గొన్నడం జరిగింది.

## బిసి పొలిటికల్ జెఏసి జిల్లా అధ్యక్షునిగా ఉల్ల లక్ష్మయ్య ముదిరాజ్



**మక్తల్ మేజర్ న్యూస్** బిసి పొలిటికల్ జెఏసి జిల్లా అధ్యక్షునిగా మండల పరిధిలోని చిట్యాల గ్రామానికి చెందిన ఉల్ల లక్ష్మయ్య ముదిరాజ్ ని నియమిస్తూ రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ నియామక పత్రం అందజేశారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన సమావేశానికి రాచాల ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వారికి జిల్లా బీసీ నాయకులు ఘన స్వాగతం పలికారు.అనంతరం రాచాల యుగంధర్ గౌడ్, జిల్లా పొలిటికల్ జేఏసీ అధ్యక్షునిగా ఉల్ల లక్ష్మయ్య ముదిరాజ్ కు నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఉల్ల లక్ష్మయ్య మాట్లాడుతూ... బీసీలను చైతన్యం చేసి బీసీల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ, బీసీల రాజ్యాధికారం కోసం పాటు పడతానన్నారు.త్వరలో జిల్లాలోని అన్ని మండలాల్లో కమిటీలు వేసి రాబోవు పంచాయతీ, స్థానిక సంస్థల ఎన్నికలకు అభ్యర్థులను సిద్ధం చేస్తామని తెలిపారు.నాపై నమ్మకముంచి జిల్లా బాధ్యత అప్పజెప్పిన స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ కి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి నాయకులు వనం తిరుపతయ్య యాదవ్, వజగౌని వెంకటన్న అక్కల మహదేవన్ గౌడ్ మాజీ కౌన్సిలర్ కల్లూరి నాగప్ప, మాజీ ఎంపీటీసీలు మారుతి గౌడ్, సురేష్ గౌడ్, పద్మ రాములు, మాజీ సర్పంచులు బి. నర్సింహులు, చాపలి ర్సింహులు, శ్రీనివాస్ గౌడ్, ప్రతాప్ రెడ్డి, ఆంజనేయులు, మోహన్ గౌడ్, చాపలి వెంకటేష్, విజయ్ గౌడ్, తాయప్ప, బంగారు లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ కొండయ్య, కల్లూరి అంజి, ఆర్టీఐ విభాగం అధ్యక్షులు గుర్రం రాఘవేందర్, వనపర్తి జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్ గౌడ్, తాటిపాముల మండల అధ్యక్షులు నాగరాజు యాదవ్, దేవర శివ, గౌతమ్ శంకర్, మ్యాదరి రాజు, చెలిమిల్ల రామన్ గౌడ్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## దొడగుంటపల్లిలో నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



**పెద్దమందడి మేజర్‌న్యూస్:** పెద్దమందడి మండలం దొడగుంటపల్లి గ్రామానికి చెందిన స్వర్గీయ మొల్గర బాలస్వామి( సాక్షి రిపోర్టర్) కృష్ణవేణి దంపతుల కుమారుడి వివాహం వనపర్తి పట్టణంలోని ఎం బి గార్డెన్ లో ఘనంగా జరిగింది ఈకార్యక్రమానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి హాజరై నూతన వధూవరులు మన్విత, సంతోష్ కుమార్ లను ఆశీర్వదించారు ఈ సందర్భంగా కుటుంబసభ్యులతో బంధుమిత్రులతో ఫోటోలు దిగి గ్రామస్తులతో మాట్లాడారు ఎమ్మెల్యే వెంట జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి, ఆదిత్య మణిగిల్ల తిరుపతిరెడ్డి గ్రామస్తులు అశోక్ కుమార్ రెడ్డి, సుదర్శన్, జీవన్ రెడ్డి మురళి గౌడ్, వెంకటేష్ వీరేష్, తదితరులు పాల్గొన్నారు

## పలు వివాహా వేడుకలో పాల్గొన్న జెడ్పి మాజీ చైర్ పర్సన్ సరిత



**మల్దకల్ మేజర్‌న్యూస్:** మల్దకల్ మండల కేంద్రంలోని స్వయంభూ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం జరిగిన పలు వివాహ వేడుకలలో జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత హాజరై నూతన దంపతులకు అక్షింతలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ బాబు,అల్వాల రాజశేఖర్ రెడ్డి, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, పటేల్ శ్రీనివాసులు, భాస్కర్ యాదవ్, డిటిడిసి నర్సింహులు, మాజీ ఎంపిపి గోవింద్, సిక్కిల మల్దకల్, మాజీ ఎంపిటీసి రాముడ, భగవంతుడు, లక్ష్మీనారాయణ, ఓబులోనిపల్లి పరుశరాముడు, కర్ణకర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన అభిమన్యు రెడ్డి



**రాజాపూర్ మేజర్‌న్యూస్.** మండలంలోని కుత్నేపల్లి గ్రామపంచాయతీలోని బోడగుట్ట తాండకి చెందిన కీ”శే.అంగోత్ ఖంధర్ నాయక్ కుమారుడు భాను ప్రసాద్ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి మాజీ సర్పంచ్ సేవియా నాయక్, మాజీ ఉప సర్పంచ్ రాజు నాయక్, రాచ మల్ల యాదగిరి, బంగారి వెంకటేష్, బోడగుట్ట తాండవాసులు, మాజీ ప్రజాప్రతినిధులు, పలువురు నాయకులు, యూత్ వింగ్ నాయకులు పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనాలు నడిపితే జైలుకే : ఎస్.ఐ విక్రమ్



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** ఇటీవల కాలంలో మద్యం సేవించి వాహనాలు నడపడం వలన ప్రమాదాల గురై ప్రాణాలు కోల్పోయి,జీవితాలు చిన్నాభిన్నం అవుతున్న నేపథ్యంలో, మద్యం తాగి వాహనాలు నడిపితే జరిమానా, జైలు శిక్ష తప్పదని, ఎస్.ఐ విక్రమ్ హెచ్చరించారు. మండల పరిధిలోని సిద్దోటం గ్రామానికి చెందిన ఏనుగొండ వెంకటయ్య మద్యం తాగి మోటర్ సైకిల్ నడిపినందుకు జైలు శిక్ష పడినట్లు ఎస్.ఐ విక్రమ్ తెలిపారు.ఎస్.ఐ విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం గత నెల29వ,తేదీన మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో “డ్రంక్ అండ్ డ్రైవ్”పరీక్షలు నిర్వహించగా,ఏనుగొండ వెంకటయ్య పట్టుపడ్డాడు, శుక్రవారం వెంకటయ్యను న్యాయస్థానం ముందు హాజరుపరచగా, మహబూబ్ నగర్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ఆర్ శశిధర్, వెంకటయ్యకు 3రోజులు జైలు శిక్ష 5000 రూపాయలు జరిమానా విధించారు. జరిమానా 5000 రూపాయలు కట్టనందున మరొక రోజు అదనంగా పెంచి మొత్తం నాలుగు రోజులు జైలు శిక్ష విధించినట్లు ఎస్.ఐ విక్రమ్ తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన బీజేపీ నాయకుడు



**అడ్డాకుల, మేజర్‌న్యూస్:** అడ్డాకుల మండల పరిధిలోని కందూరులో మాందిపేట మణెమ్మ అనారోగ్యంతో బాధపడుతూ చనిపోవడం జరిగింది. గ్రామానికి చెందిన సీనియర్ బీజేపీ నాయకుడు మున్నూరు రమేష్ బాధిత కుటుంబ సభ్యులకు తన సానుభూతిని తెలిపి అంత్యక్రియల కోసం రూ. 5000 ఆర్థిక సాయం శుక్రవారం తన అనుచరుల ద్వారా అందజేశాడు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో స్థానిక బీజేపీ నాయకులు మాజీ ఉపసర్పంచ్ శంకర్, ఆర్టీసీ మన్యం, వెంకటయ్య, బుచ్చయ్య, మహేష్,ఆనంద్ రాములు ఉన్నారు.

## డ్రంకెన్ డ్రైవ్ కేసులో ముగ్గురికి జైలు శిక్ష



**అమరచింత, మేజర్ న్యూస్:** డ్రంకెన్ డ్రైవ్ కేసులో ఐదుగురిని పట్టుకున్నట్లు ఎస్సై బి. సురేష్ తెలిపారు. గురువారం నాడు పోలీస్ బృందం డ్రంకెన్ డ్రైవ్ కార్యక్రమాన్ని చేస్తుండగా మద్యం సేవించి ద్విచక్ర వాహనాలను నడుపుతున్న ఐదుగురిని పట్టుకున్నట్లు తెలిపారు. శుక్రవారం ఆత్మకూరులోని కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి ఇద్దరికీ ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల ప్రకారం జరిమానా విధించినట్లు సురేష్ తెలిపారు. మండల పరిధిలోని పామిరెడ్డి పల్లెకు చెందిన ఎం. నరసింహ, బి. రత్నారెడ్డి, అమరచింతకు చెందిన జి. శేఖర్ లకు ఆరు రోజులపాటు జైలు శిక్ష విధించినట్లు తెలిపారు.

## కోడిపందాలు ఆడుతున్న నలుగురు వ్యక్తులపపై కేసు నమోదు : ఎస్సై బి నరేష్



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** కోడి పందాలు ఆడుతున్న నలుగురు వ్యక్తులపై కేసు నమోదు అయినట్లు ఎస్సై బి నరేష్ వివరాల ప్రకారం పెద్ద పల్లి గ్రామ శివారులో శుక్రవారం బుగ్గ స్వామి గుడి దగ్గర పెద్దపల్లి బాలస్వామి, కస్తాల భాస్కర్, చాకలి సలేశ్వరంరామకృష్ణ కోడిపందాలు ఆడుతుండగా పోలీసులు వారిని పట్టుకున్నారు వారి దగ్గర నుండి రెండు కోళ్లు మరియు 3000 రూపాయలు పట్టుకొని పంచనామా నిర్వహించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై బి నరేష్ తెలిపారు.

## సామూహిక ఉపనయన కార్యక్రమానికి హాజరైన రాజ్ కుమార్ రెడ్డి

### - రాజ్ కుమార్ రెడ్డిని సత్కరించిన నిర్వాహకులు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని ఈశ్వర్ మందిర్ మడి మహేల్ లో శుక్రవారం జరిగిన సామూహిక ఉపనయన (ముంజ్) కార్యక్రమానికి భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కే.రాజ్ కుమార్ రెడ్డి.. ఫౌండేషన్ సభ్యులతో కలిసి హాజరయ్యారు. శివాలయంలో శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కార్యక్రమ నిర్వాహకులు రాజ్ కుమార్ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రుద్రారెడ్డి, శివరాజ్, శ్రీనివాస్, చామకూర నగేష్, ఎం.సంతోష్, వై.సంతోష్, వెంకటరావెంకటరావు, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## పలు వివాహా వేడుకలలో పాల్గొన్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రంలో జరిగిన పలు వివాహ వేడుకలలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు బిఆర్ఎస్ నాయ కుడు మురలీ సాగర్ ఆహ్వానం మేరకు అస్కాని సుభద్రమ్మ శ్రీనివాసులు కుమారుడు ఉదయ్ సాగర్ వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు స్వర్గీయ మొల్గరి.బాలస్వామి రిపోర్టర్ కుమారుడు సంతోష్ వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. పుల్లయగారి. రామేశ్వరమ్మ ఊసే నయ్య పాతపల్లి వారి కుమార్తె అంజలి వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వెంట గట్టు యాదవ్, నందిమల్ల.అశోక్, ఉంగులం తిరుమల్ ,స్టార్ రహీమ్,గోవిందు నాయుడు,పెద్దముక్కల రవి తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన లాలాపేట్ లల్లు ముదిరాజ్



**మక్తల్ మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని కాచ్‌వార్ గ్రామంలో జరిగిన ఉజెల్లి నర్సిములు డీలర్ కూతురు వివాహానికి ముఖ్యఅతిథిగా లాలాపేట్ లల్లూ ముదిరాజ్ వారి కుటుంబ సమేతంగా హాజరై నూతన వధూవరులకు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిఖిల్ ముదిరాజ్, నారాయణపేట బీసీ సేన జిల్లా అధ్యక్షులు సేలేటి వెంకటేష్ ముదిరాజ్, రఘు, వెంకటేష్, తిమ్మప్ప,గోవింద్ తదితరులు పాల్గొన్నారు

## వివాహా వేడుకలలో పాల్గొన్న జెడ్పి మాజీ చైర్ పర్సన్ సరిత



**ధరూర్ మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని మర్లబీడ్, అల్వాలపాడు, పార్చర్ల, పెద్ద చింతరేవుల గ్రామాలలోని ఆంజనేయస్వామి ఆలయంలో జరిగిన పలు వివాహ వేడుకలలో మాజీ జెడ్పి చైర్‌పర్సన్, కాంగ్రెస్‌పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ హాజరై నూతన దంపతులకు అక్షింతలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు.వీరి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ బాబు,అల్వాల రాజశేఖర్ రెడ్డి,గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, పటేల్ శ్రీనివాసులు, భాస్కర్ యాదవ్, డిటిడిసి నర్సింహులు, చింతరేవుల సురేష్, ఆనంద్, శివరాజ్, గోపాల్, నల్లారెడ్డి, ఆంజనేయులు, ఓబులోనిపల్లి పరుశరాముడు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి దేహం లభ్యం



**చిన్నంబావి మేజర్‌న్యూస్:** చిన్నంబావి మండల పరిదిలోగల వెలగొండ గ్రామ సమీపంలో గుర్తుతెలియని శవం లభ్యమైన ఘటన శుక్రవారం చిన్నంబావి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై జగన్మోహన్ తెలిపిన వివ రాల ప్రకారం.. వెలగొండల గ్రామ పరిధిలో గుర్తుతెలియని వ్యక్తి మృతి దేహం ఉన్నట్లు వాహనదారులు సమాచారమేరకు ఘటన స్థలానికి చేరుకు న్న పోలీసులు రోడ్డుపక్కన ఉన్న శవాన్ని తీసి పరిసరాలను పరిశీలించారు. దాదాపు చనిపోయి రెండు మూడు రోజులు అయ్యివుం టుందని మృతుని మొహం కుక్కలు తిన్నవని గుర్తు పట్టలేనంత ఉందని అన్నారు

## కల్వకుంట్ల కవితను కలిసిన దారమోని గణేష్



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ను హైదరాబాద్ లోని ఆమె నివాసంలో శుక్రవారం బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. నాగర్ కర్నూల్ జిల్లాలో జాగృతిని బలోపేతం చేయడం, జాగృతి బృందం ద్వారా చేయవలసిన కార్యక్రమాల గురించి చర్చించడం జరిగిందని గణేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొమ్ము శ్రీనివాస్ యాదవ్, ఆంజనేయులు ,శేఖర్, సైదులు, నాగరాజు తదితరులు ఉన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం
## - ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి సహాయ నధి పేదలకు వరమని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్య భద్రతకు సీఎం సహా నిధి ఎంతో అండగా ఉందని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్, నాయకులు ఆనంద్ కుమార్, అశోక్ రెడ్డి, భూపతిరెడ్డి, సంజివ్ యాదవ్, రమకాంత్ రెడ్డి, సంతు యాదవ్, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, లబ్ధిదారులు ఉన్నారు.

## లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** అచ్చంపేటనియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన లబ్ధిదారులకు శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలోని పేద ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పాటుపడుతుందని లక్షలు ఖర్చు చేసి కార్పొరేట్ వైద్యశాలల్లో చికిత్స చేయించుకోలేని వారికి సీఎంఆర్ఎఫ్ పథకం కొండంత అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ



**కోస్గి మేజర్‌న్యూస్:** కోస్గి మండలంలో కల్యాణ లక్ష్మీ,షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్తమాన్ని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏనుముల తిరుపతి రెడ్డి నిర్వహించారు. శుక్రవారం మండల తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండలానికి చెందిన 109 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మీ, షాదిముబారక్ చెక్కుల పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద ఆడ బిడ్డల పెళ్లిలకు బాసటగా నిలిచేందుకు ఖర్చుల కోసం చెక్కులు అందించడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వార్ల విజయకుమార్,కడా అధికారి వెంకటరెడ్డి, తహసీల్దార్ బక్క శ్రీనివాసులు,మండల పార్టీ అధ్యక్షుడు రఘువర్ధన్ రెడ్డి,బెజ్జు రాములు,మేకల రాజేష్,ఇద్రిస్,బెందుర్ రాములు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తకోట యాదవుల ఐక్యతకు నిలువెత్తు సాక్ష్యం శ్రీకృష్ణ ఆలయ నిర్మాణం

- కొత్తకోట శ్రీకృష్ణ ఆలయ కమిటీ సభ్యులను అభినందించిన ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి
- ఆలయ నిర్మాణానికి రెండు లక్షల విరాళం అందజేసిన ఎమ్మెల్యే





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** శ్రీకృష్ణుని మార్గం మోక్షమార్గమని ప్రతి ఒక్కరు శ్రీకృష్ణుని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పిలుపునిచ్చారు. వనపర్తి జిల్లా కొత్తకోట పట్టణ శివారులో నూతనంగా నిర్మిస్తున్న శ్రీకృష్ణ ఆలయాన్ని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబ్‌నగర్ జిల్లాలో ఇంత పెద్ద శ్రీకృష్ణ ఆలయం లేదని ఈ ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టిన శ్రీకృష్ణ కమిటీ సభ్యులందరినీ ఆయన అభినందనలు తెలియజేశారు ఈనెల 13, 14, 15 తేదీల్లో నూతన ఆలయంలో శ్రీకృష్ణ విగ్రహా ప్రతిష్ఠ కార్యక్రమ సందర్భంగా నిర్వహించే ఉత్సవాలకు తమ వంతు ఆర్థిక సహాయం అందజేయగలరని కోరిన ఆలయ కమిటీ సభ్యుల అభ్యర్ధనకు స్పందించిన ఎమ్మెల్యే 2 లక్షల రూపాయల నగదును విరాళంగా అందజేశారు కార్యక్రమంలో వాస్తు జ్యోతిష్యులు ప్రవీణ్ , వెల్టూరు మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి చీర్ల శేఖర్ మణిగిల్ల తిరుపతి రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు పట్టణ వాసులు తదితరులు పాల్గొన్నారు

# ఈవీఎం గోడౌన్‌ను తనిఖీచేసిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రంలోని ఈవీఎం (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్) గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ బాదవత్ సంతోష్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం ప్రతి నెలా ఈవీఎం గోడౌన్ తనిఖీ చేయాల్సిన నిబంధన ఉందని, ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల అమలును కచ్చితంగా పాటిస్తున్నామని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో ఈవీఎంల భద్రతకు అత్యంత ప్రాముఖ్యత గల అంశమని, అందుకే ప్రతినెలా నిర్దేశిత సమయంలో వీటి భద్రతను పరిశీలించేందుకు ప్రత్యేకంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈవీఎం గోడౌన్ తనిఖీ సందర్భంగా, ఈవీఎంల నిల్వ పరిస్థితులు, భద్రతా ఏర్పాట్లు, గోడౌన్‌కు సంబంధించిన సీసీ కెమెరాల కార్యకలాపాలు, సీలింగ్ (ముద్ర) వివరాలు మరియు అనధికార వ్యక్తుల ప్రవేశం నిరోధించే చర్యలను ఆయన సమీక్షించారు. అలాగే, ఈవీఎంల భద్రతకు సంబంధించి ఇప్పటివరకు చేపట్టిన చర్యలను పరిశీలించారు. కలెక్టర్ వెంట నాగర్‌కర్నూల్ తహసిల్దార్ తబిత, ఎలక్షన్ డి రాఘవేంద్ర గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులు తదితరులు ఉన్నారు.

# బండలాగుడు పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే



**అడ్డాకుల, మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని రాచాలలో కొనసాగుతున్న చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి చెన్నకేశవ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వృషభ రాజముల బండలా గుడు పోటీలను లాంఛనంగా ప్రారంభించి పోటీలను తిలకించారు. కాగా 32 టీములు గత రెండు రోజులుగా కబడ్డీ పోటీలలో పాల్గొనగా సాయంత్రం జరిగిన మూల మల్ల, రాచాల ఫైనల్ పోటీలలో మూలమల్ల మొదటి బహు మతి గెలుచుకున్నది. కబడ్డీ ఫైనల్ మ్యాచ్ చూసేటందుకు పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించినందుకు నిర్వాహకులను గ్రామస్తులు అభినందించి సన్మానించారు. పోటీలలో పాల్గొన్న విజేతలకు బహుమతి ప్రధానోత్సవం చేశారు. బండలాగుడు కార్యక్రమాన్ని తిలకించిన వారిలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొండ జగదీష్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు నాగిరెడ్డి, డీసీసీ కార్యదర్శి విజయ మోహన్ రెడ్డి, మూస పేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శెట్టి శేఖర్, దేవాలయ ధర్మకర్త గౌని చెన్నారెడ్డి, రాచాల మాజీ సర్పంచ్ పాశం తిరుపతయ్య, స్థానిక నాయకులు ఉన్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**మక్తల్ మేజర్ న్యూస్** పట్టణ కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో 168 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ పథకం పెదలకు వరం లాంటిదని అన్నారు. పేదింటి ఆడపిల్లలు తల్లిదండ్రులకు భారం కాకూడదని ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సతీష్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్యలో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్
గద్వాల జిల్లా :
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ
నారాయణపేట జిల్లా : ఊట్కూర్
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా :
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల, తిమ్మాజిపేట
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757